వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...

శుక్రవారం 29 - 05 - 2026

## ఆదివాసిల ఇలవేల్పుల పండుగలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా మే 28 (వార్త వేకువ) :** అశ్వాపురం మండలం పరిధిలోని గొందిగూడెం కొత్తూరు, గ్రామంలో, గురువారం,బాపనమ్మ చంద్రపాల (బాలరాజు) ఆదివాసుల ఇలవేల్పుల పండుగ కార్యక్రమానికి హాజరైన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతి, పండుగలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఎమ్మెల్యే పాయం, మాట్లాడుతూ, పూర్వీకుల ఆచారాలను కాపాడుకోవడం ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత, మహిళలు సంప్రదాయ నృత్యాలు మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ప్రజలతో కలిసి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,ఆదివాసీ సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, బాబు, తుక్కాని మధుసూదన్ రెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత, వేములపల్లి రమేష్, స్థానిక సర్పంచ్ కోండ్రు అంజమ్మ, మరియు వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఏనిక ఉషారాణి, మచ్చా నరసింహ రావు, ఉప సర్పంచ్, ఎడమ సురేష్,ఏనిక రవి, ఆవుల రవి, చుంచు ఏకాంబరం, గొంది గోపాలకృష్ణ, బండ్ల మునీశ్వరరావు, సూరిబాబు, వెంకటేశ్వర్లు, విజయ్, సంపత్ కుమార్, సారయ్య, రాంబాబు, సుభద్ర, రామారావు, కోండ్రు రామచంద్రయ్య, వెంకటాచారి, వెంకన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు పాల్గొన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి



**భద్రాద్రి జిల్లా మే 28 (వార్త వేకువ) :** అశ్వాపురం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ, నందమూరి తారక రామారావు 103 వ జయంతి, వేడుకలు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, తుళ్లూరి ప్రకాష్ రావు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, హాజరయ్యారు, ఈ సందర్భంగా, ఆయన, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, ఎన్టీఆర్ చిత్రపటం ముందు కేక్ కటింగ్ చేసి, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో, మండల మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,సర్పంచ్, బానోత్ సదర్ లాల్, మాజీ ఎంపీటీసీ తుళ్ళూరి గంగా భవాని, నాయకులు ముత్తినేని వాసు, టిడిపి వాసు, ప్రముఖ వ్యాపారవేత్త రాయల సత్యనారాయణ, మరియు సాయిన్నీ సంపత్ కుమార్, మరియు ఎన్టీఆర్ అభిమానులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళితసంఘాల,జేఏసీ,ఆధ్వర్యంలో, అంబేద్కర్ విగ్రహం తొలగింపు పై నల్ల బ్యాడ్జిలతో, మూడవరోజు నిరసన



**భద్రాద్రి జిల్లా మే 28 (వార్త వేకువ) :** అశ్వాపురం మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధ రాత్రి పోలీస్ బలగాల నడుమ అధికారులు ఇష్టం వచ్చినట్లు విగ్రహాన్ని జేసీబీ తో లాక్కొని ఆర్ అండ్ బి, కార్యాలయం పక్కన చెత్తలో ఉంచారు. గురువారం, మూడు రోజులు అవుతున్న, నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి, దళిత సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ని, ఆర్ అండ్ బి, గెస్ట్ హౌస్ వద్ద కు, తరలించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహం, దగ్గర నుండి, మొదలుకొని, దళిత సంఘాల జేఏసీ నాయకులు, ర్యాలీగా వెళ్లి, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేసిన, ప్రధాన సెంటర్ వరకు, నినాదాలతో, హోరెత్తించారు. నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దళిత సంఘాల జేఏసీ నాయుకులు, గద్దల నాగేశ్వరరావు, చెట్టి సురేష్, వారు ఇరువురు, మాట్లాడుతూ. అంబేద్కర్ విగ్రహం ఎక్కడైతే తొలగించారు.మళ్ళీ అదే స్థానంలో పెట్టే అంతవరకూ నిరంతరం ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో, దళిత సంఘాల జేఏసీ నాయకులు, ఇసంపల్లి కృష్ణ, గద్దల రామకృష్ణ, మద్దెల అన్నపూర్ణ, తోటమళ్ళ నిర్మల, మేకల భాస్కర్, రాజేష్, జూపెల్లి ధ్రువ కుమార్, మిరియాల బాలకృష్ణ,కాలవ విజయ రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్కని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, లు, పాయం, డాక్టర్ తెల్లం వెంకట్రావు,



**భద్రాద్రి జిల్లా మే 28 (వార్త వేకువ) :** సారపాక ఐటిసి గెస్ట్ హౌస్ లో, మంత్రి సీతక్కతో,ఎమ్మెల్యే లు, పాయం వెంకటేశ్వర్లు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, వారు ఇరువురు, మర్యాదపూర్వకంగా కలిసి మంత్రిని శాలువాలతో సత్కరించినారు. ఈ సందర్భంగా, మంత్రి సీతక్కతో, ఎమ్మెల్యే,లు పినపాక, భద్రాచలం నియోజకవర్గ,ల అభివృద్ధిపై నిధులు మంజూరు కోరుతూ, మంత్రితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా, ఎమ్మెల్యే పాయం, పినపాక నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐటీసీ ప్రతినిధులు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**కాప్రా, మే 28 (వార్త వేకువ) :** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని హైటెన్షన్ రోడ్‌లో కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో, జమ్మిగడ్డలో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో, అలాగే మీర్‌పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి మరియు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత ఎన్టీఆర్ రాజకీయాలతో పాటు సినీరంగంలో కూడా చెరగని ముద్ర వేసిన విశిష్ట వ్యక్తి అని కొనియాడారు.పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానుభావుడైన ఎన్టీఆర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమాజ సేవ, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, టీడీపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నాదర్గుల్ గ్రామ రైతులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ విద్యాశాఖ మంత్రిరిని రైతు సమస్యల పరిష్కారానికై వారిని మర్యాదపూర్వకంగా కలిసారు






**నాదర్గుల్ మే 28 (వార్త వేకువ) :** నాదర్గుల్ గ్రామ రైతులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ విద్యాశాఖ మంత్రిరిని రైతు సమస్యల పరిష్కారానికై వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నాదర్గుల్ సర్వే నెంబర్ 613/119 లో ఉన్న 373 ఎకరాల ప్రభుత్వ భూమిలో గత 60 ఏళ్లుగా సుమారు 150 రైతు కుటుంబాలు సేద్యం చేస్తున్నాయి. వీటిని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ సహకారంతో వాటిని బలహీన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల నుండి లాక్కోవడానికి సహకరిస్తున్నాయ. అంతేకాకుండా అక్కడున్నటువంటి రైతులపై దాడులు మరియు అక్రమ కేసులు నమోదు చేస్తూ రైతులను భయభ్రాంతుల గురిచేస్తున్న సందర్భంగా మా సమస్యకి ఎమ్మెల్యే సబితమ్మ న్యాయం చేస్తారని పూర్తిగా విశ్వసించి వారిని కలసి మా యొక్క సమస్యలను విన్నవించడం అయినది. ఇది విన్న ఎమ్మెల్యే సబితమ్మ మరియు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు రాబోయే రోజుల్లో రైతులందరితో ఒక పెద్ద ఉద్యమాన్ని నిర్మించబోతున్నామని అని తెలియజేశారు అందులో మీ సమస్యలు కూడా చేరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఏ మీటింగ్లో రైతు ప్రతినిధులు పాల్గొని వారికి రిప్రజెంటేషన్ ఇవ్వడం అయినది.

# ఈడి దాడులకు సిపిఐ (ఎం) భయపడదు.

ఎన్నికల బాండ్ల సేకరించిని ఏకైక పార్టీ సిపిఐ( ఎం).

నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్ ధరల పెంచిన మోడీ.

సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్.

వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన దిష్టిబొమ్మ దగ్ధం.



**వైరా మే 28 (వార్త వేకువ) :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సిపిఐ( ఎం) నేతలను టార్గెట్ చేసి కేంద్ర దర్యాప్తు సంస్థలతో రాజకీయ దాడి చేస్తుందని, సిపిఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు కేరళశీమాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ పై మోడీ రాజకీయ కక్షతో చేస్తున్న ఈడీ దాడులకు సిపిఐ ఎం పార్టీ భయపడదని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అన్నారు. గురువారం సిపిఐఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పినరాయి విజయన్ పై ఈ డి దాడులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ సిపిఐఎం విలువలతో కూడిన రాజకీయాలు చేస్తుందని, కార్పోరేట్ సంస్థల నుంచి ఎన్నికల బాండ్ల సేకరించిని ఏకైక పార్టీ సిపిఐ ఎం అని గుర్తు చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి స్వార్థ రాజకీయాల కోసం వినియోగిస్తుందని, ఈడీ బీజేపీ అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. ఒకవైపు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచుతూ ప్రజలపై తీవ్ర భారాలు మోపుతూ మరోవైపున ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం అవినీతిని ప్రశ్నించే వ్యక్తులపై మోడీ ఈడీ దాడులు చేస్తూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. మోడీ ఈడి చేస్తున్న దాడులను సిపిఐ ఎం తీవ్రంగా ఖండిస్తుంది అని అన్నారు. ప్రజాస్వామిక లౌకిక శక్తులను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఐఎం నాయకులు హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి బత్తిరన్న గుడిమెట్ల రజిత గొంతు సమత కాంసాని మల్లికాంబ కొంగర సుధాకర్ గుడిమెట్ల మోహన్ రావు షేక్ నాగుల్ భాష ఎనమద్ది రామకృష్ణ మాలపాటి మల్లికార్జునరావు మాడపాటి వెంకటేశ్వరరావు మాలపాటి రామారావు నరికొండ అమరేంద్ర వడ్లమూడి వెంకటరావు దేవుళ్ళ కృష్ణ వేల్పుల మైఖేల్ ముగ్గ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు రమేష్‌కు "గౌతమ బుద్ధ సేవ రత్నం అవార్డు"



**కాప్రా జవహర్ నగర్, మే 28 (వార్త వేకువ) :** హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయమండలి, సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ మరియు నేషనల్ ఆంటీ క్రైమ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెరుకు రమేష్‌కు ప్రతిష్టాత్మక "గౌతమ బుద్ధ సేవ రత్నం అవార్డు"ను ఘనంగా ప్రదానం చేశారు.సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న నిరంతర సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును అందజేశారు. సామాజిక సేవలో విశేష కృషి చేసిన వారికి జాతీయ స్థాయిలో ఇచ్చే గౌరవంగా ఈ అవార్డును నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా చెరుకు రమేష్ మాట్లాడుతూ, "ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది. గౌతమ బుద్ధుడు చూపిన సమతా, కరుణ మార్గంలో సామాజిక న్యాయం కోసం మరింత కృషి చేస్తాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు, మానవ హక్కుల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని చెరుకు రమేష్‌ను అభినందించారు.

## పినరై విజయన్‌పై ఈడీ దాడులను ఖండిస్తూ సీపీఎం నిరసన

### బీజేపీ--కాంగ్రెస్ కుమ్మక్కుతో రాజకీయ కక్షసాధింపు: జి. శ్రీనివాసులు



**కాప్రా, మే 28 (వార్త వేకువ) :** కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ నివాసంపై ఈడీ దాడులు జరపడం దుర్మార్గమైన చర్య అని సీపీఎం కాప్రా సర్కిల్ కార్యదర్శి జి. శ్రీనివాసులు విమర్శించారు. కేరళలో బీజేపీ--కాంగ్రెస్ కుమ్మక్కుతో ఈడీని ఉపయోగించి రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.ఈడీ దాడులను నిరసిస్తూ సీపీఎం కాప్రా సర్కిల్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జి. శ్రీనివాసులు మాట్లాడుతూ, నిష్పక్షపాతంగా పనిచేస్తున్న సీపీఎం నాయకులను భయభ్రాంతులకు గురిచేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతోందన్నారు.రాజకీయ ప్రత్యర్థులపై ఈడీ దాడులు నిర్వహించి వారిని ఒత్తిడికి గురిచేసి, అనంతరం "వాషింగ్ మిషన్" రాజకీయాల ద్వారా తమ పార్టీలో చేర్చుకోవడం బీజేపీ తీరుగా మారిందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పలువురు ప్రతిపక్ష నేతలపై ఈడీ దాడులు జరిపి, తరువాత వారిని పార్టీలో చేర్చుకుని పదవులు కట్టబెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని విమర్శించారు.ఇలాంటి బెదిరింపులతో కమ్యూనిస్టులను భయపెట్టలేరని, వెంటనే ఈడీ దాడులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మీ. లింగస్వామి, కాప్రా సర్కిల్ కమిటీ సభ్యులు పి. గణేష్, కె.వి. చారి, బి.వి. సత్యనారాయణ, జి. యాదగిరిరావు, పి.బి. చారి, శివనారాయణ, ఎంఎస్ రావు, శ్రీమన్నారాయణ, జీవీ రావు, శోభ, శారద, శివరామకృష్ణ, జయరాజు, కృష్ణమాచార్యులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ మృతి

### పెద్దనేమిలా గ్రామంలో విషాద ఛాయలు






**నూతనకల్.. మే 28 (వార్త వేకువ) :** మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది స్థానికులు పోలీసులు తెలిపిన విరాల ప్రకారం పెద్ద నేమిలా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మరాటి రామస్వామి (65) తన సొంత పని నిమిత్తం ఉదయం మండల కేంద్రానికి వచ్చి పని ముగించుకుని తిరిగి తన స్వగ్రామానికి వెళ్లడానికి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద టీఎస్ 29 టీఏ 3275 గల పల్లె వెలుగు బస్సు సూర్యాపేట నుంచి మహబూబాబాద్ వెళ్లే బస్సు ఎక్కుతుండగా బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడంతో అతను బస్సు కింద పడి పొట్ట భాగంలో తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు 108 వాహనంలో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు మృతి చెందినట్లు తెలిపారు మృతిని భార్య మరాటి అనసూయ ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు ఆయన మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

## 16,20వ వార్డులలో దివిస్ లేబొరేటరీస్ సహకారంతో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం







**చౌటుప్పల్,మే28 ((వార్త వేకువ) :** చౌటుప్పల్ మున్సిపాలిటీ బంగారిగడ్డ16 మరియు 20వ వార్డులలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలన్న లక్ష్యంతో దివిస్ లేబొరేటరీస్ గతంలో ఏర్పాటు చేసిన రెండు వాటర్ ప్లాంట్లను సిఎస్ఆర్ నిధులతో ఆధునీకరించి స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,వార్డు కౌన్సిలర్లు బత్తుల జయమ్మ దాస్,ఎండి హన్ను బాయ్ లతో ప్రారంభించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారధ్యంలో దివిస్ లేబొరేటరీస్ కంపెనీ వారు ముందుకు వచ్చి తమ వార్డులలో వాటర్ ప్లాంట్ కేంద్రాలను ఏర్పాటు చేయడంపట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఇకపై త్రాగునీటి సమస్యలు తీరుతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దివిస్ లేబొరేటరీస్ అధికారులు కిషోర్,గోపి మరియు వార్డు ప్రజలు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**కార్డ్ పొందే విధానం :** వాటర్ ప్లాంట్ ద్వార వాటర్ పొందాలనుకునేవారు మొదటగా 200 రూపాయలు రీఛార్జ్ చేసినచో 50:00 రూపాయలు కార్డు ఫీజు,150:00 రూపాయల రీఛార్జ్ బ్యాలెన్స్ కార్డులో అందుబాటులో ఉంటుంది.ప్రతి 20 లీటర్ల నీటికి 5:00 రూపాయల చొప్పున రోజుకు 80 నుండి 100 లీటర్ల వరకు నీటిని పొందే అవకాశం ఉంటుంది.కార్డు రీఛార్జ్ కోసం8096648612 నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర క్వాలిటీ ఫ్యూయల్స్ పెట్రోలియం బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**భద్రాద్రి జిల్లా మే 28 (వార్త వేకువ) :** అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట గ్రామం మాజీ ఎంపీటీసీ కమటం నరేష్,ఆధ్వర్యంలో,జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు, ఆహ్వానం మేరకు,నూతనంగా ఏర్పాటు చేసిన, పెట్రోలియం బంకు ప్రారంభోత్సవానికి, ముఖ్య అతిథిగా హాజరైన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,ఈ సందర్భంగా, మొండికుంట,లో జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన, నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర క్వాలిటీ ఫ్యూయల్స్ భారత్ పెట్రోలియం బంక్, ను, గురువారం,ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు, ఈ సందర్భంగా,ఎమ్మెల్యే పాయం,మాట్లాడుతూ, వాహనదారులకు, ప్రజలకు నాణ్యమైన ఇంధన సేవలు అందుబాటులోకి రావడం ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వాణిజ్య సంస్థలు ఏర్పడడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయి అని, పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, ఓరుగంటి రమేష్ బాబు,గాదె కేశవరెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత, వేములపల్లి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్యా,మల్లెలమడుగు సర్పంచ్ మచ్చా నరసింహారావు, ఆవుల రవి, జిల్లా జనరల్ సెక్రటరీ బారాజు సంపత్, బేతం రామకృష్ణ, సమకూరి వెంకన్న, బచ్చు వెంకటరమణ, బురెడ్డి, తుక్కాని మధు, సర్వకృష్ణ, సుంచు ఏకాంబరం, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దిన్నె దేవరపాడు గ్రామస్తుల సొంతింటి కలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

**13 ఏళ్లుగా ఎదురుచూస్తున్న దిన్నె దేవరపాడు గ్రామస్తులకు న్యాయం ఎప్పుడు**

**దిన్నె దేవరపాడు గ్రామస్తుల ఆవేదనను మంత్రి గారు, ప్రభుత్వం వినాలి**

**ఇంటి పట్టాలు ఇచ్చి వదిలేయడం కాదు -- హద్దులు చూపించి ఇళ్లు నిర్మించేలా చేయాలి**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ**





**కర్నూల్ :** కర్నూలు రూరల్ మండలం దిన్నె దేవరపాడు గ్రామ ప్రజల సొంతింటి కల ఇప్పటికీ నెరవేరకపోవడం అత్యంత దురదృష్టకరమని, ప్రభుత్వాలు మారినా గ్రామస్తుల సమస్య మాత్రం పరిష్కారం కాకపోవడం సిగ్గుచేటని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం దిన్నె దేవరపాడు గ్రామంలో గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించిన సమస్యల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 300 మందికి పైగా పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు మంజూరు చేశారని, అయితే అనంతరం వచ్చిన ప్రభుత్వాలు వాటిపై సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల లబ్ధిదారులు ఇప్పటికీ ఇళ్ల నిర్మాణానికి నోచుకోలేక పోతున్నారని విమర్శించారు. ఇంటి పట్టాలు ఇచ్చినప్పటికీ సంబంధిత భూములకు సర్వే నిర్వహించక పోవడం, నంబర్ రాళ్లు పాతకపోవడం, హద్దులు నిర్ధారించకపోవడం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. దిన్నె దేవరపాడు గ్రామ ప్రజల దశాబ్దాల సొంతింటి కలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి మీసాల సుమలత మాట్లాడుతూ దిన్నె దేవరపాడు గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 427, 428, 429, 430లలో 2013 కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటి పట్టాలు పంపిణీ చేశారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సర్వే పూర్తి చేసి, లబ్ధిదారులకు స్పష్టమైన హద్దులు కేటాయించి, ఇళ్ల నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని సుమలత కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర 10 ఎరువుల ధర వందల్లో రైతులను ధగ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**ఏపీ రైతు సంఘము జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ**



**కర్నూల్ :** కేంద్రంలోని బిజెపి కూటమి ప్రభుత్వం రైతు పండించిన పంటల కు 10 రూపాయలు పెంచి రైతులు వాడే మందుల ధరలు వంద నుండి 300 వందలపైనే పెంచి రైతులను ధగ చేస్తూ, కార్పొరేటేశక్తులు బడా కంపెనీల ప్రయోజనాల కోసం వందల్లో ధరలు నిర్ణయించటం మోస పూరిత ,వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే ప్రయత్నమే నని ఏపీ రైతు సంఘము జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ నూతనపల్లి గ్రామంలో జీవోను దగ్ధం చేస్తూ మాట్లాడటం జరిగినది ,ఆలిండియా కిసాన్ సభ,సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్త పిలుపులో భాగంగా కర్నూలు మండలం నూతనపల్లె గ్రామం లో గ్రామ రైతు సంఘం నాయకులు శేఖర్, భాష శ్రీనివాసులు ఆధ్వర్యములో పెంచిన కాంప్లెక్స్ ఎరువులు,గ్రోమర్,పొటాసియం తదితర మందుల ధరలను తగ్గించాలని , రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల మేరకు ప్రకటించాలని ,డీజిల్,పెట్రోల్ ధరలు తగ్గించాలని కేంద్రప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతులను తగుల బెట్టి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతము లో మొక్కజొన్న కు క్వింటాల్ కు 2,400 ప్రకటించి 16వందల నుండి 18వందల వరకు కొన్నారని నేడు బీజేపీ ప్రభుత్వం 10 రూపాయలు పెంచి 2410 రూపాయలు ప్రకటించటం చూస్తే రైతుల పట్ల ఏ పాటి ప్రేమ ఉందో రైతులు ఆలోచించాలని,ఇంకోవైపు మందుల కంపెనీలు ఉత్పత్తి చేసే గ్రోమర్,పొటాసియం తదితర మందులు తయారు చేసే వాటిపై వంద నుండి మూడువందల రూపాయలు పెంచి వారి కొమ్ము కాస్తూ ఓట్లు వేసిన న రైతుల నడ్డి విరుస్తుందని ఇటువంటి పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.కార్పొరేట్ కంపెనీలు ధర పెంచిన వెంటనే అమలు లోకి వస్తుందని అదే రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర ప్రకటించిన ధర రాదని,ఉదాహరణకు మొక్క జొన్న క్వింటాల్ కు 2400 ప్రకటించి 1600, 1800 రైతు నుండి కొంటున్న,పాలకులు చట్టాన్ని అమలు చేయక రైతులను మోసం,ధగ చేస్తున్నారని రైతులు సంఘటితంగా ఉన్నపుడే రైతే రాజు అవుతాడని అన్నారు ఈ కార్యక్రమములో భాస్కర్,భాష,శ్రీనివాసులు తదితర రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన డాక్టర్ రాహుల్ కు అభినందనలు

**డాక్టర్ లయన్ రాయపాటి శ్రీనివాస్**



**కర్నూల్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నర్సింగ్ హోమ్స్ అండ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎన్నికయిన లయన్ డా. రాహుల్ ను లయన్స్ క్లబ్ అఫ్ కర్నూల్ ఫోర్ట్ సభ్యులు లయన్ పద్మశాలి వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ అఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి లయన్స్ జిల్లా గవర్నర్ అడ్వైసర్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ లు మరియు క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను పలువురు ప్రశంసించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ప్రైవేట్ ఆసుపత్రుల పాత్ర ఎంతో కీలకమని డా. రాహుల్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రైవేట్ హాస్పిటల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ బాలమద్దయ్య తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం మరియు ప్రైవేట్ హాస్పిటల్స్ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, ఆసుపత్రుల ప్రతినిధులు, సామాజిక సేవకులు పాల్గొన్నారు. డా. రాహుల్ గారి సేవలు భవిష్యత్తులో కూడా సమాజానికి ఎంతో ఉపయోగపడాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం సన్మాన పత్రం మరియు జ్ఞాపికను అందజేశారు.ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సేవల రంగంలో ప్రైవేట్ ఆసుపత్రుల సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

# రెండేళ్లలో ఊహించని అభివృద్ధి చేశాం

**కర్నూలును పారిశ్రామికంగా ముందుకు తీసుకెళుతున్నాం**

**రెండవ రోజు మహానాడులో మంత్రి టీజీ భరత్ గుప్తా**



**కర్నూల్ :** తమ ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలో రాష్ట్రంలో ఊహించని విధంగా అభివృద్ధి చేశామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. రెండవ రోజు నగరంలోని వివిధ క్లస్టర్లలో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ దేశం గర్వించదగ్గ నాయకుడు అన్నారు. ఆయన అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శవంతంగా నిలిచాయన్నారు. తెలుగు జాతి ఎన్టీఆర్‌ను ఎన్నటికి మర్చిపోదని కొనియాడారు. ఇక ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వంలో పేదలకు అన్నివిధాలా అండగా ఉంటున్నామన్నారు. పింఛన్ల పంపిణీ, తల్లికివందనం పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేకూర్చుతాయన్నారు. అన్న క్యాంటిన్ ద్వారా పేదల కడుపు నింపుతున్నట్లు తెలిపారు.కర్నూలు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు మంత్రి టీజీ భరత్ గుప్తా తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా ఓర్వకల్లుకు భారీగా పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. పేదలకు ఎంతో ఉపయోగపడే కర్నూలు ప్రభుత్వాసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానన్నారు. కర్నూలును స్మార్ట్ చేసేందుకు అహర్నిశలు కష్టపడుతున్నానన్నారు. నగరంలో ఇప్పటివరకు 850పైగా కొత్త విద్యుత్ స్తంభాలు అమర్చినట్లు చెప్పారు. 40కి పైగా ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చామన్నారు. సమస్య ఉందని తెలిసిన వెంటనే పరిష్కరిస్తు న్నామన్నారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారన్నారు. గతంలో తక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై పోరాడినట్లు తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని వై.ఎస్ జగన్ చెబుతున్నారన్నారు. గత ప్రభుత్వ పాలన అరాచకంగా సాగిందని, ప్రజలు మెచ్చేవిధంగా తమ ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. పుట్టినరోజులకు సేవా కార్యక్రమాలు చేసే సంస్కృతి తమదైతే.. రోడ్లపై ఫ్లెక్సీలకు పొట్టేళ్ల రక్తం చిందించేది వైసీపీ నైజం అన్నారు. వైసీపీ విధానాలు ప్రజలందరికీ అర్థమవుతున్నాయన్నారు.

# కర్నూలులో ఘనంగా వర్చువల్ మహానాడు కార్యక్రమం

**పాల్గొన్న మంత్రి టి.జి.భరత్**





**కర్నూలు :** కర్నూలు నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్ 5 పరిణయ ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన “వర్చువల్ మహానాడు” కార్యక్రమం వైభవంగా జరిగింది. పార్టీ శ్రేణులు, నాయకుల భారీ చేరికల మధ్య ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ వర్చువల్ మహానాడు మహోత్సవంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య ఆహారశుద్ధి శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**హాజరైన ముఖ్య నాయకులు:**

ఈ కార్యక్రమంలో మంత్రి టి.జి.భరత్‌తో పాటు పలువురు పార్టీ కీలక నేతలు పాల్గొన్నారు:

శ్రీ పెల్లకూరు శ్రీనివాస రెడ్డి (తెలుగుదేశంపార్టీ జోన్ 5 ఇంచార్జి)

గుడిసె ఆది కృష్ణమ్మ (కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు)

ఉమర్ ముత్యార్ గారు (కర్నూలు నియోజకవర్గం పార్టీ పరిశీలకులు)

ముంతాజ్ గారు (రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ డైరెక్టర్)

ఎల్లప్ప గారు (రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ డైరెక్టర్)

**ముఖ్య విశేషాలు:**

డిజిటల్ మాధ్యమం ద్వారా జరిగిన ఈ మహానాడు వేదికపై నేతలంతా ఒకచోట చేరి పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణ మరియు ప్రజా సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి.భరత్ మరియు ఇతర నేతలు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ 5 పరిధిలోని భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి మహానాడు కార్యక్రమం విజయవంతం

**టిడిపి సీనియర్ నాయకులు పెద్ద లక్ష్మన్న**





**కర్నూలు :** మహానాడు కార్యక్రమం కర్నూలు సమీపంలోని బీ.తాంద్రపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బీ. తాంద్రపాడు గ్రామ తెదేపా సీనియర్ నాయకులు పెద్ద లక్ష్మన్న ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం పొదుపు భవనంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పెద్ద లక్ష్మన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. బీ. తాంద్రపాడు అభివృద్ధి కి కృషి చేస్తున్న కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ డీ. విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కి ధన్యవాదాలు తెలిపారు. గంగమ్మ చెరువు ను అభివృద్ధి చేస్తామని ఎన్నికల సమయంలో హామీ మేరకు సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకుని పోయి అభివృద్ధి కి సహకరిస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్నక్యాంటీన్ లను తిరిగి ప్రారంభించి పేదలకు కడుపు నిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్ని లక్ష్మన్న తెలిపారు.

# క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణీ

**జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్**



**కర్నూలు :** ప్రపంచ ఆకలి దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలులోని టౌన్ మోడల్ కళాశాల (హైస్కూల్) ఆవరణలో క్రీడాకారులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రస్తుతం కోచ్ లు శివ, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇక్కడ వేసవి శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. సమాజంలో ఎవరూ ఆకలితో అలమటించకూడదన్న ఉద్దేశంతోనే క్రీడాకారులకు తమ వంతుగా పౌష్టికాహారాన్ని అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజంలో తమకు తోచినంత సహాయాన్ని ఇతరులకు అందించాలని ఆయన కోరారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల మనసుకు ఎంతో తృప్తి లభిస్తుందని, భవిష్యత్తులో జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ తరఫున మరిన్ని విస్తృత సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జోసేఫ్, కోచ్ లు శివ, సుబ్రహ్మణ్యం మరియు పలువురు క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**దేవనకొండ :** మండల కేంద్రం లో మరియు గ్రామాలలో తెర్నేకల్ కోటకొండ యం. కే. కొట్టాల కరివేముల గుమ్మారాళ్ల ఐరన్ బండ బి. సెంటర్ గుండ్లకొండ కుంకునూరు తదితర గ్రామాల్లో బక్రీద్ వేడుకలు ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఈద్గా మైదానాలు, మసీదుల్లో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. చిన్నారులు, పెద్దలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగ సందడి నింపారు. బక్రీద్ త్యాగం, సేవా భావం, మానవత్వానికి ప్రతీకగా భావిస్తారని మత పెద్దలు తెలిపారు. పేదలకు సహాయం చేయడం ఈ పండుగ ప్రత్యేకత అని వివరించారు.

# ఉమ్మడి జిల్లాల, జిల్లా స్థాయి రగ్బీ ఎంపిక పోటీలు



**కర్నూలు :** జూన్ 3 న కర్నూలు ఉమ్మడి జిల్లాల, జిల్లాస్థాయి రగ్బీ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు కర్నూలు జిల్లా సంఘం అధ్యక్షుడు, కార్యదర్శులు జి.సురేంద్ర , బొల్లవరం రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం స్థానిక రాష్ట్ర రగ్బీ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అండర్ – 18 ఉమ్మడి జిల్లాల ఎంపిక పోటీలను బి. క్యాంపు క్రీడా మైదానంలో, ఉదయం 10 గంటలకు, వయస్సు 2008 నుంచి 2011 సంవత్సరాల మధ్య జన్మించిన బాల బాలికలు మాత్రమే అర్హులని, ఆసక్తి గల క్రీడాకారులు పది రూపాయల దరఖాస్తు రుసుమున చెల్లించి నిర్ణీత సమయంలో పాల్గొనవలసిందిగా కోరారు. ఇందులో ప్రతిభ ఘనపరిచి ఎంపికైన క్రీడాకారులు పల్నాడు జిల్లాలలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి రబ్బీ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్య వహిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన 9393827585,7569436343 నంబర్స్.

# ఘనంగా నగరంలో బక్రీద్ పండుగ వేడుక సంబరాల అంబరాలు

**రాజ్ విహార్ నుండి కొత్త బస్టాండ్ వరకు వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తగు జాగ్రత్తలను తీసుకున్నారు.**

**తెలుగు రాష్ట్రాల లోని పలు ప్రాంతాలలో పొట్టేళ్ల సంతలు కిటకిటలాడుతాయి.**





**కర్నూలు :** త్యాగము, దానధర్మాలు మరియు విశ్వాసానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు గురువారం స్థానిక ఈద్గాలు,మసీదుల లో అంగరంగ వైభవముగా జరుపుకుంటున్నారు. రంజాన్ తర్వాత అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ పండుగ సందర్భంగా ఉదయాన్నే మసీదులలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహిస్తున్నారు. అల్లాహు పట్ల తమకున్న భక్తిని చాటుకుంటూ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం దుల్ –హిజ్జా నెలలో ఈ పండుగను జరుపుకుంటారు. పండుగ నేపథ్యంలో మార్కెట్లో రద్దీగా, కోలాహలంగా ముస్లిం సోదరి, సోదరుల సమూహంతో కళకళలాడుతున్నాయి. ఈ సందర్భంగా ఉదయాన్నే కొత్త దుస్తులు ధరించి ఈద్గాలు మరియు మసీదులకు భారీగా తరలి వెళ్లిన ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నమాజ్ అనంతరం ఒకరికొకరు ఆ లింగనం చేసుకుంటూ “ఈద్ ముబారక్ “ శుభాకాంక్ష లను తెలుపుకుంటూ కరజాలాలను కలుపుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రార్థనలు వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా ముస్లిం సోదరులు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్రాల రాజకీయ నాయకులు, అధికారులు, ప్రతినిధులు, ముస్లిం సోదరులకు “ ఈద్ ముబారక్ “ అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మే 31 న జిల్లా స్థాయి చెస్ ఎంపిక పోటీలు




**కర్నూలు :** ఈ నెల 31 న కర్నూలు జిల్లా స్థాయి అండర్ 19 సంవత్సరాల లోపు బాల బాలికలకు వేరువేరు విభాగాలలో చెస్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు కర్నూలు జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డి రాకేష్ రెడ్డి, కార్యదర్శి కామిశెట్టి శ్రీనివాస్, చీఫ్ ఆర్బిటర్ రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం కర్నూలు జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఏ. క్యాంపు వండర్ కబ్స్ ప్రీ స్కూల్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రా చెస్ సంఘం నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు, జిల్లా క్రీడాకారుల ఎంపిక పోటీలకు ఈ నెల 30 వ తేదీ సాయంత్రం 6 గంటలకు లోగా ఏపీ చెస్ వెబ్ సైట్ లో 200/- ఫోన్ పే ద్వారా ఎంట్రీలు నమోదు చేసుకోవాల్సిం దిగా వారు తెలిపారు. ఈ పోటీలను నగరంలోని కిమ్స్ హాస్పిటల్ దగ్గర ఏ. క్యాంపు వండర్ కబ్స్ ప్రీ స్కూల్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పర్యవేక్షకులు, కరస్పాండెంట్ ఎం. దివ్యా రెడ్డి, ప్రిన్సిపల్ జె .పల్లవి పాల్గొంటున్నారు. వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

